

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news

PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : ఐ.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 77 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శుక్రవారం 14-08-2026 |
|---|---|---|---|---|---|

## విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి

ఎడిటర్ . కర్నూలు జిల్లా

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

సెల్...9000367833

సెల్...8074937223

# అమరావతి రైతులది...

రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం ప్రారంభించారు

# త్యాగమే కాదు..స్ఫూర్తి..!!

- కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు
- రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నాం
- రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి
- రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా..
- మరి భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలి
- ఆవిధంగా ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది
- రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా..
- ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు అన్నదాతలు ముందుకొచ్చారు
- నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది
- 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు
- అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా..
- "సీడ్ యాక్సెస్ రహదారి ద్వారా రాజధానికి రాజమార్గం ఏర్పాటు చేసుకున్నాం
- నీటి సమస్యలేని ఏకైక రాజధాని అమరావతి...
- విద్యుత్ స్తంభాలు, వైర్లు కనిపించని ఆధునిక నగరమిది
- గ్యాస్‌తో సహా అన్నీ భూగర్భం నుంచే వెళ్లే రాజధాని మన అమరావతి
- రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్ట మొదటి సక్సెస్..
- రాజధానితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష..
- హెల్తీ వెల్తీ హ్యాపీ కావాలన్నదే అందరి సంకల్పం కావాలి : చంద్రబాబు

సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జీల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.





2లో

**అమరావతి:** అమరావతి రైతులది త్యాగమే కాదు.. స్ఫూర్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిని కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని సీఎం ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రోడ్డును అనుసంధానించే స్టీల్ బ్రిడ్జీల ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హాజరైన రైతులు,





# స్మార్ట్ రేషన్ కార్డుకు 9 రకాల రక్షణ

హోలోగ్రామ్ నుంచి ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ వరకు

నకిలీలను అడ్డుకునేలా టెక్నాలజీ వినియోగం

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుంచి పంపిణీ చేయనున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకు నకిలీలను రూపొందించకుండా నివారించేలా తొమ్మిది రకాల ఆధునిక భద్రతా ఫీచర్లతో తయారు చేశారు. బ్యాంకు నోట్లు, పాస్‌పోర్టులు వంటి అత్యంత భద్రత కలిగిన పత్రాల్లో ఉపయోగించే టెక్నాలజీని వినియోగించారు. దీన్ని ఆహారభద్రత కార్డు (రేషన్‌కార్డు)గా పేర్కొన్నారు. పైన ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కుడివైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రాలను ముద్రించారు. రేషన్‌కార్డు నంబరు, కుటుంబ యజమాని పేరు, చౌకధరల దుకాణం సంఖ్యతో పాటు గ్రామం, మండలం, జిల్లా.. రేషన్‌కార్డుదారు ఇంటి చిరునామా వివరాలున్నాయి. కుటుంబ యజమానిగా మహిళల పేర్లనే ముద్రించారు. సాంకేతికమైన పలు భద్రతా ఫీచర్లు జోడించడంతో.. ఈ కార్డును స్కాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు నిర్ధారణ అవుతాయి.



## ఏనుగుల వల్ల జరిగే మానవ మరణాలను

# 70 శాతం వరకు తగ్గించగలిగాం..!!

- ఏనుగులు.. అడవుల సంరక్షణ, జీవవైవిధ్యానికి కాపలాదారులు, దేశ వారసత్వానికి ప్రతీకలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగింది
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 132-142 అడవి ఏనుగులు ఉన్నాయి...
- కర్ణాటక నుంచి నాలుగు కుంకీలను తీసుకువచ్చి ముసలివాగులో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు : పవన్

2లో

**విశాఖపట్నం:** ఏనుగులు.. అడవుల సంరక్షణ, జీవవైవిధ్యానికి కాపలాదారులు, దేశ వారసత్వానికి ప్రతీకలు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలోని గురువారం ఏర్పాటు చేసిన ప్రపంచ ఏనుగుల దినోత్సవ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగింది. 150 ఏనుగుల కారిడార్లు గుర్తించి రక్షణ కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 132-142 అడవి ఏనుగులు ఉన్నాయి. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో మానవ-ఏనుగు సంఘర్షణ సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటకతో కలిసి చర్యలు చేపట్టాం. కర్ణాటక నుంచి నాలుగు కుంకీలను తీసుకువచ్చి ముసలివాగులో ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేశాం. కుంకీల సహాయంతో 50కి పైగా సంఘర్షణ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించి, ఏనుగుల వల్ల

## మైనారిటీ రిజర్వేషన్లకు మోదీ, అమిత్ షా..

# వ్యతిరేకం..!!

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి



- ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించింది
- రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారు
- అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసింది
- పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు
- కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోంది
- కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోంది
- గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం
- రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించాం..
- మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలి
- విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశాం
- ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలి
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

2లో





**హైదరాబాద్:** ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ



# కర్నూలులో జగన్ పర్యటన..

## 38 కి.మీ దూరానికి 5 గంటలు!

**కర్నూలు:** వైకాపా అధ్యక్షుడు జగన్ కర్నూలు జిల్లా జైలు వద్దకు చేరుకున్నారు. జైలులో ఉన్న ఆ పార్టీకి చెందిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఆయన పరామర్శించారు. పంచలింగాలలోని జిల్లా జైలు పరిసరాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. వైకాపా కార్యకర్తలు వాటిని తోసుకుంటూ జైలు గేటు వరకు వెళ్లారు. జగన్ పర్యటనలో ఎలాంటి రోడ్‌షోలకు కర్నూలు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి కర్నూలు జైలు వరకు 38 కి.మీ దూరం చేరుకోవడానికి జగన్ సుమారు 5 గంటల సమయం తీసుకున్నారు. వైకాపా కార్యకర్తలు భారీ ర్యాలీగా వచ్చి అడుగడుగునా పోలీసు



ఆంక్షల్ని ఉల్లంఘించారు. బళ్లారి చౌరస్తాలో హైవేపై డీజే పెట్టి బైక్‌లతో హల్‌చల్ చేశారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌జామ్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పల్లె సాక్షి



# అమరావతి రైతులది... త్యాగమే కాదు..స్ఫూర్తి..!!

**(మొదటిపేజీ తరువాయి)** స్థానికులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. "రాష్ట్ర విభజన తర్వాత ఏమవుతుందో తెలియని స్థితిలో అందరం ఉన్నాం. రాజధాని ఎక్కడ నిర్మించాలో అర్థం కాని పరిస్థితి. శివరామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. మెజారిటీ ప్రజలు అమరావతినే సూచించారు. రాజధాని లేకపోతే మనం ఏమీ చేయలేమని గ్రహించి నిర్మాణానికి సంకల్పించా.. మరి భూములు కావాలి కదా? మహానగరంగా ఎలా చేయాలని ఆలోచిస్తే.. ల్యాండ్‌పూలింగ్ కాన్సెప్ట్ వచ్చింది. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేస్తే బాగుంటుందని ఆలోచించా. ఒక్కమాట చెప్పగానే.. నన్ను నమ్మి భూములిచ్చేందుకు అన్నదాతలు ముందుకొచ్చారు. నోటిఫికేషన్ ఇచ్చిన 58 రోజుల్లోనే రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. 33వేల ఎకరాలు ఇచ్చేందుకు.. 29వేల మంది రైతులు ముందుకొచ్చారు. అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా" అని నాటి సంగతులను సీఎం వివరించారు.

**అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు..** "సీడ్ యాక్సెస్ రహదారి ద్వారా రాజధానికి రాజమార్గం ఏర్పాటు చేసుకున్నాం. అమరావతిని ఆపడం ఇక ఎవరితరం కాదు. నీటి సమస్యలేని ఏకైక రాజధాని అమరావతి. విద్యుత్ స్తంభాలు, వైర్లు కనిపించని ఆధునిక నగరమిది. గ్యాస్‌తో సహా అన్నీ భూగర్భం నుంచే వెళ్లే రాజధాని మన అమరావతి. ఇవాళ ప్రారంభించిన రోడ్డు చిన్న ట్రైలర్ మాత్రమే. రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్ట మొదటి సక్సెస్. రాష్ట్రాభివృద్ధిలో మొదటి మెట్టు ఎక్కాం. రాజధానితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. హెల్తీ వెల్తీ హ్యాపీ కావాలన్నదే అందరి సంకల్పం కావాలి. అమరావతి నిర్మాణం చేసి చరిత్ర సృష్టిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, నాదెండ్ల మనోహర్, తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఏనుగుల వల్ల జరిగే మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగాం..!!

**(మొదటిపేజీ తరువాయి)** జరిగే మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగాం. రాష్ట్ర ప్రభుత్వం 'హనుమాన్' కార్యక్రమంలో భాగంగా ర్యాపిడ్ రెస్పాన్స్ వాహనాలు, ఏడు వన్యప్రాణుల అంబులెన్స్‌లను ఏర్పాటుచేసింది. వీటిద్వారా 200కు పైగా వన్యప్రాణులను రక్షించగా, 30కుపైగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. ఏనుగుల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కూడిన ఉద్యమంగా మారాలి" పవన్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ జానపద కళకు అరుదైన గౌరవం..

**రాష్ట్రపతి చేతుల మీదుగా దుర్శేటి రామయ్యకు పురస్కారం!**

**దుర్శేటి రామయ్యకు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం లభించింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఈ జానపద కడ్డీ తంత్రి కళాకారుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ జానపద సంగీతానికి, కడ్డీ తంత్రి కళకు ఆయన చేసిన సేవలకు ఈ గుర్తింపు లభించింది. ఇది తెలంగాణ జానపద కళలకు జాతీయ స్థాయిలో గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చింది.**



పెద్దపల్లి: తెలంగాణ జానపద కళకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన జానపద కడ్డీ తంత్రి కళాకారుడు దుర్శేటి రామయ్య కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారానికి ఎంపికయ్యారు. జానపద సంగీత విభాగంలో తెలంగాణ నుంచి ఆయనకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రామయ్య అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. తెలంగాణ జానపద సంగీతాన్ని, కడ్డీ తంత్రి కళను రామయ్య ఎన్నో ఏళ్లుగా కాపాడుతూ, భావితరాలకు పరిచయం చేస్తూ వస్తున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పురస్కారం అందుకోవడం గర్రెపల్లి గ్రామానికి ప్రత్యేక గౌరవంగా నిలిచింది. తమ గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన రామయ్యను గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ జానపద కళలకు మరింత ప్రాచుర్యం తీసుకురావడంలో ఈ పురస్కారం స్ఫూర్తిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస సముదాయాల్ని పరిశీలించిన చంద్రబాబు

**అమరావతి:** రాజధాని అమరావతిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస సముదాయాల్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. సీడ్ యాక్సిస్ రోడ్డు ప్రారంభోత్సవం అనంతరం ఆయా



భవనాల వద్దకు సీఎం చేరుకున్నారు. మొత్తం టవర్‌లు అన్నీ కలియతిరిగారు. మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ ఉన్నతాధికారులు ఆయనకు పూర్తయిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం పలు సూచనలు చేశారు. సుందరీకరణ, గార్డెనింగ్, ల్యాండ్ స్కేపింగ్, ఫ్లోరింగ్ తదితర పనుల్ని పరిశీలించారు. అనంతరం పలు ఫ్లాట్లలోకి వెళ్లి... డైనింగ్ రూమ్, హాల్, కిచెన్, కార్యాలయం, ఇంటీరియర్ వర్క్‌ను చూశారు. టెర్రస్‌పైకి వెళ్లి అమరావతి నిర్మాణ పనుల్ని చూశారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్ కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రగులుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్

**పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లోని ముజఫరాబాద్, రావాలాకోట్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నిరంతరం నిరసనలు రేగుతున్నాయి. రెండువారాల క్రితం అక్కడి పరిస్థితులు అదుపు తప్పాయి. నిరసనకారులు భద్రతా వాహనాలకు నిప్పు పెట్టగా, సాయుధ బలగాలు అనేక చోట్ల ఉద్యమకారులపై కాల్పులకు తెగబడ్డాయి. దాంతో ఇరువైపులా ప్రాణనష్టం తప్పలేదు. కశ్మీర్ శరణార్థులు పీవోకేలో రాజకీయంగా పైచేయి సాధించినప్పటి నుంచి స్థానికుల్లో వారిపై తీవ్ర వ్యతిరేకత, ఆగ్రహావేశాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి.**

కశ్మీర్ నుంచి వలస వెళ్లినవారు పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో రాజకీయంగా ఆధిపత్యం సాధించినప్పటి నుంచి స్థానికుల్లో వ్యతిరేకత పెరుగుతోంది. అక్కడ స్వయంప్రతిపత్తి కలిగిన గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం ప్రత్యేక హోదాను కుదించడం గురించి 2020లో చర్చలు



ముమ్మరమైనప్పుడు, స్థానికులకూ శరణార్థులకూ మధ్య విభజన రేఖలు మరింతగా బలపడ్డాయి. జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తిని ఇచ్చే 370వ రాజ్యాంగ అధికరణను భారత ప్రభుత్వం రద్దు చేయడం పీవోకేలోనూ ప్రకంపనలు సృష్టించింది. గిల్గిత్-బాల్టిస్థాన్‌తో పాటు ఇతర ప్రాంతాలను పాకిస్థాన్ రాజ్యాంగ, జాతీయ రాజకీయ చట్రంలోకి తీసుకురావడానికి జరుగుతున్న ప్రయత్నాలను పీవోకే రాజకీయ పార్టీలు చాన్నాళ్లుగా వ్యతిరేకిస్తున్నాయి. ఇంతకాలం స్వయంప్రతిపత్తి కలిగిన ప్రాంతాలను పాకిస్థాన్‌లో రాష్ట్రాలుగా మార్చడం గురించి ఇస్లామాబాద్‌లో ఉన్నతాధికారుల మధ్య జరుగుతున్న చర్చలు పీవోకేలో కోపతాపాలను పెంచాయి. ఫలితంగా అక్కడ తాజాగా పలు దశల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో విభేదాలు మరింత ప్రజ్వరిల్లాయి. పీవోకే ప్రజల ఆందోళనలను పట్టించుకోని పాకిస్థాన్ పాలకులు బలప్రయోగంతో నిరసనలను అణచి వేయాలనుకోవడం వారికే ఎదురుతంతోంది.

**తక్కువ సీట్లున్నా పైచేయి వారిదే...** పీవోకే అసెంబ్లీలోని 53 సీట్లలో 45 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. వాటిలో జమ్మూకశ్మీర్ శరణార్థుల కోసం 12 స్థానాలను ప్రత్యేకించారు. ఈ సీట్లే దాదాపు ప్రతి ఎన్నికలోనూ నిర్ణయాత్మకమవుతున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు ఈ పన్నెండు స్థానాల్లో గెలుపొందినవారి ఓట్లే కీలకమవుతున్నాయి. పీవోకేలో స్థానికులు తీసుకునే నిర్ణయాలను నీరుగార్చే సామర్థ్యం జమ్మూకశ్మీర్ శరణార్థులకు ఉంది. వీరు ఎన్నుకునే ప్రజాప్రతినిధులు పీవోకే అసెంబ్లీలో పాకిస్థాన్ జాతీయ పార్టీలకు మద్దతివ్వడంతో పాటు వాటి విధానాలను సమర్థిస్తారు. ప్రస్తుత ఎన్నికల్లోనూ అధికార పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్(నవాజ్) గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇది మొదటి రెండు విడతల పోలింగ్‌లోనూ విజయం సాధించింది. బిలావల్ భుట్టో నాయకత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ(పీపీపీ) వెనకబడిపోయింది. పీవోకేలో ఆగస్టు 10న ఎన్నికలు జరగాల్సిన 11 స్థానాలకు ఏడింటిలో పోలింగ్‌ను శాంతిభద్రతల సమస్యల వల్ల నిరవధికంగా వాయిదా వేశారు. సమీక్ష తరవాత కొత్త పోలింగ్ తేదీలను ప్రకటిస్తామని పాక్ ఎన్నికల సంఘం పేర్కొంది. వివాదాస్పద శరణార్థుల స్థానాల్లో ఎన్నికలపై నిషిద్ధ జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ(జేఏఏసీ) జూన్ నుంచి నిరసనలు తెలుపుతోంది. ఈ నిరసనల్లో ప్రాణనష్టం జరిగిందని అవామీ కమిటీ ఆరోపిస్తుండగా, దాన్ని ప్రభుత్వం కొట్టిపారేస్తోంది. ఈ నేపథ్యంలో జేఏఏసీతో పాటు స్థానిక రాజకీయ బృందాలు ఎన్నికలను బహిష్కరించాయి. 2023లో ఏర్పడిన జేఏఏసీ స్థానికులకు బలమైన ప్రతినిధిగా నిలుస్తోంది. అభివృద్ధి, పౌర సమస్యలపై ఉద్యమిస్తోంది. జమ్మూకశ్మీర్ శరణార్థుల కోసం రిజర్వ్ చేసిన 12 సీట్లను రద్దు చేయాలనేది దాని ప్రధాన డిమాండ్లలో ఒకటి.

**మిలిటెంట్ గ్రూపులపై ప్రభావం...** పీవోకే ఉగ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా ఉంది. హిజ్బుల్ ముజాహిదీన్ వంటి గ్రూపులు ఈ ప్రాంతంలో స్థావరాలను నిర్వహిస్తున్నాయి. ఉగ్రవాద ముఠాలకు ప్రారంభంలో గణనీయమైన స్థానిక మద్దతు లభించేది. ఇప్పుడు అది తగ్గిపోతోంది. పీవోకేలో మొదటినుంచీ శాంతియుతంగా ఎన్నికలు జరుగుతూ వచ్చినా, ఇటీవల హింస చోటుచేసుకుంటోంది. పీవోకే అసెంబ్లీలో జమ్మూకశ్మీర్ శరణార్థుల ప్రతినిధుల రాజకీయ పాత్రపై స్థానికుల్లో అసంతృప్తి పెరుగుతోంది. రిజర్వుడు సీట్ల ద్వారా అసెంబ్లీలోకి ప్రవేశించే 12 మంది సభ్యులు పీవోకే ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించడం లేదని స్థానికులు నమ్ముతున్నారు. పాక్ ప్రధాన పార్టీల రాజకీయ దృక్పథానికే వారు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు భావిస్తున్నారు. వారి అసంతృప్తి పీవోకేలో తిష్ఠ వేసిన మిలిటెంట్ గ్రూపులు, వారి కమాండర్లపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మిలిటెంట్లు ఈ ప్రాంతంలో ఇంతవరకు ఇష్టారీతిన కార్యకలాపాలు సాగించేవారు. కానీ, ప్రస్తుతం స్థానికుల్లో పెరుగుతున్న కోపం, అసంతృప్తి మిలిటెంట్లకు చిక్కులు తెచ్చిపెట్టవచ్చు. పీవోకేలోని ఉగ్రవాద కమాండర్లు, వారి క్యాడర్లలో ఎక్కువమంది భారతీయ భద్రతా సంస్థల వాంటెడ్ జాబితాలో ఉన్నారు. వారు పీవోకే నుంచి మకాం మార్చడం తేలిక కాదు. స్థానికుల మద్దతు తగ్గడం మొదలైతే మిలిటెంట్ల కార్యాచరణ సామర్థ్యం దెబ్బతింటుంది. ఇది భారత్‌కే లాభిస్తుంది. అందుకే జరుగుతున్న పరిణామాలను ఇండియా నిశితంగా గమనిస్తోంది.

# మైనారిటీ రిజర్వేషన్లకు మోదీ, అమిత్ షా వ్యతిరేకం..!!

**(మొదటిపేజీ తరువాయి)** నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. SIR పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## వెంకన్న హుండీ బంగారంపై టీటీడీ సంచలన నిర్ణయం..!!

**ముఖ్యంగా హుండీలో లభించే బంగారు కానుకలను నేరుగా విక్రయించకూడదని నిర్ణయించింది**
**వాటిని బంగారు బిస్కెట్లుగా మార్చి బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచే విధానాన్ని అనుసరించాలి**
**మరోవైపు బంగారు ఆభరణాల్లో ఉన్న రత్నాలు, విలువైన రాళ్లను మాత్రం వేరు చేసి వేలం వేయాలి**
**హుండీ ద్వారా వచ్చిన సంపదను శాశ్వతంగా బంగారు రూపంలోనే నిల్వ చేయాలి**

**తిరుమల:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించే హుండీ కానుకల విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక మార్పులకు



ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ముఖ్యంగా హుండీలో లభించే బంగారు కానుకలను నేరుగా విక్రయించకూడదని నిర్ణయించింది. వాటిని బంగారు బిస్కెట్లుగా మార్చి బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచే విధానాన్ని అనుసరించాలని భావిస్తోంది. మరోవైపు బంగారు ఆభరణాల్లో ఉన్న రత్నాలు, విలువైన రాళ్లను మాత్రం వేరు చేసి వేలం వేయాలని ప్రతిపాదించింది. భక్తులు మొక్కులు చెల్లించుకునే సమయంలో తమకు తోచిన విధంగా నగలు, బంగారు వస్తువులను హుండీలో సమర్పిస్తుంటారు. సామాన్య భక్తుల నుంచి సంపన్నుల వరకు స్వామివారికి సమర్పించే ఈ కానుకలు టీటీడీ ఆదాయంలో కీలక భాగంగా ఉన్నాయి. అయితే వీటి నిర్వహణ, భద్రత, సద్వినియోగంపై మరింత పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో నిబంధనల్లో మార్పులు చేయాలని టీటీడీ భావిస్తోంది. ప్రతిపాదన ప్రకారం.. హుండీ ద్వారా లభించే మేలిమి బంగారాన్ని విక్రయించకుండా బంగారు బిస్కెట్లుగా మార్చి జాతీయ బ్యాంకుల్లో గోల్డ్ డిపాజిట్ పథకం కింద జమ చేయాలని నిర్ణయించింది. అవసరమైనప్పుడు ఉత్సవమూర్తుల ఆభరణాలు, మంగళసూత్రాలు, ఇతర ఆలయ అవసరాల కోసం ఈ బంగారాన్ని వినియోగించే అవకాశం ఉంటుంది. టీటీడీ వద్ద ఇప్పటికే భారీగా బంగారు నిల్వలు ఉన్నాయని, వాటి ద్వారా వడ్డీ ఆదాయం కూడా వస్తోందని అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో రత్నాలు, వజ్రాలు, ఇతర విలువైన రాళ్లు పొదిగిన ఆభరణాలను వేరు చేసి వాటిని వేలం వేయాలని ప్రతిపాదించారు. ఆ వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని నగదు రూపంలో టీటీడీ ఖాతాల్లో ఉంచకుండా, తిరిగి బంగారు బిస్కెట్లు కొనుగోలు చేసి బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలనే విధానం ప్రతిపాదనలో ఉంది. తద్వారా హుండీ ద్వారా వచ్చిన సంపదను శాశ్వతంగా బంగారు రూపంలోనే నిల్వ చేయాలని టీటీడీ భావిస్తోంది. వేలం వేయాల్సిన ఆభరణాల విలువను టీటీడీ అప్రైజర్లు, గుర్తింపు పొందిన జమాలజిస్టులు, ప్రభుత్వ మింట్‌కు చెందిన నిపుణులు కలిసి అంచనా వేయాలని ప్రతిపాదించారు. టీటీడీ జువెలరీ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదం అనంతరం, రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కూడిన కమిటీ సమక్షంలో ఏడాదికి ఒకసారి వేలం నిర్వహించేలా నిబంధనలు రూపొందించాలని భావిస్తోంది. ఈ మార్పులకు గతంలో ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫారసులను కూడా టీటీడీ పరిగణనలోకి తీసుకున్నట్లు చెబుతోంది. హుండీ బంగారం వినియోగం, ఆభరణాల నిర్వహణ, బంగారు నిల్వల పెట్టుబడి వంటి అంశాల్లో నిబంధనలను స్పష్టత చేయాల్సిన అవసరం ఉందని గతంలోనే సూచనలు వచ్చాయి. అయితే టీటీడీ ప్రతిపాదనపై అభ్యంతరాలు కూడా వ్యక్తమవుతున్నాయి. భక్తులు స్వామివారికి మొక్కుగా సమర్పించిన బంగారు కానుకల్లోని రత్నాలు, రాళ్లను వేలం వేసే అధికారం టీటీడీకి ఎంతవరకు ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భక్తుల విశ్వాసంతో సమర్పించిన కానుకలను ఎలా వినియోగించాలన్న విషయంలో మరింత స్పష్టత, చట్టపరమైన పరిశీలన అవసరమని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, 2026లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఆలయాల బంగారు నిల్వలను ప్రభుత్వం మానిటైజ్ చేయబోతోందన్న ప్రచారాన్ని ఖండించింది. ఆలయాలు, మత సంస్థల వద్ద ఉన్న బంగారంపై కేంద్రం కొత్త మానిటైజేషన్ పథకం తీసుకురావడం లేదని స్పష్టం చేసింది. ఇప్పటికే టీటీడీ భక్తులు సమర్పించిన ఇతర వస్తువులను నిబంధనల ప్రకారం వేలం వేస్తోంది. ఉదాహరణకు 2026లో భక్తులు సమర్పించిన వస్త్రాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తంగా, వెంకన్న హుండీలోని బంగారు కానుకలను అమ్మకుండా వాటి విలువను భవిష్యత్ ఆలయ అవసరాలకు, బ్యాంకు డిపాజిట్ల ద్వారా ఆదాయానికి ఉపయోగించుకోవాలన్నదే టీటీడీ ప్రతిపాదనలో ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. అయితే రత్నాలు, విలువైన రాళ్ల వేలం అంశంపై తుది నిర్ణయం ప్రభుత్వం ఆమోదం, నిబంధనల స్పష్టత తర్వాతే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

## నాందేడ్‌లో సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి..

**చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు!**

**మహారాష్ట్రలోని నాందేడ్‌లో పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి జరిగింది. ఘటన అనంతరం ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలు, ఆయన ఆరోగ్య పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.**



నాందేడ్ (ఆగస్టు 13): మహారాష్ట్రలోని నాందేడ్‌లో శిరోమణి అకాలీ దళ్ (బాదల్) జాతీయ అధ్యక్షుడు, పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి జరిగింది. తన కుటుంబ సభ్యులతో కలిసి గురుద్వారా మాతా సాహిబ్ కౌర్‌లో పూజలు చేసేందుకు వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఓ నిహంగ్ సిక్కు కిర్పాన్‌తో బాదల్‌పై దాడికి ప్రయత్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో బాదల్ భద్రతా సిబ్బంది కూడా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటన సందర్భంగా వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దాడిలో బాదల్ చేతికి గాయమైంది. దాడి జరిగిన వెంటనే ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు స్పాట్‌కు విచారణ చేపట్టారు. ఈ ఘటనతో గురుద్వారా పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. దాడికి పాల్పడిన వ్యక్తి ఎవరు, అతడి ఉద్దేశం ఏమిటి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, నాందేడ్‌లోని హజూర్ సాహిబ్ గురుద్వారా సిక్కు సమాజానికి అత్యంత పవిత్రమైన ప్రదేశాల్లో ఒకటి. ఇది సిక్కు మతంలోని ఐదు తఖ్త్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది.

## అవయవ దానంతో...
# ఎనిమిది ప్రాణాలకు పునర్జన్మ

**విజయనగరంలో అవయవ దానంపై అవగాహన ర్యాలీ**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్**

**విజయనగరం** : అవయవ దానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆగస్టు 13 సందర్భంగా విజయనగరం జిల్లాలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జాతీయ అవయవ దాన దినోత్సవం ఆగస్టు మూడు కాగా, ఆగస్టు 13వ తేదీ న అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా విజయనగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవయవ దానం ప్రాధాన్యతను వివరించారు.బ్రెయిన్ డెత్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేస్తే కిడ్నీలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, పేగులు తదితర అవయవాలతో పాటు కణజాలాలను దానం చేయడం ద్వారా ఎనిమిది మంది వరకు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్నియా, చర్మం, చేతులు తదితర కణజాలాల దానం కూడా ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.అదేవిధంగా పార్థివదేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం ద్వారా వైద్య విద్యార్థుల శిక్షణకు, భవిష్యత్ వైద్య పరిశోధనలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు అవయవ, శరీర దానంపై అపోహలు వీడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అవయవ దానం చేసేవారిలో ఎక్కువ మంది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే ఉన్నందున, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అవయవ దాతల కుటుంబాల్లో అర్హులైన వారికి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక విధానం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే విజయనగరం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవయవాల సేకరణ, భద్రపరచడం, మార్పిడి కోసం అవసరమైన ప్రత్యేక మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. అవయవ దానం ద్వారా ఒక్క వ్యక్తి మరణానంతరం పలువురికి కొత్త జీవితం అందించే అవకాశం ఉందని, ఈ సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు.






## ప్రజా సమస్యల పరిష్కారానికి
# జననాయకుడు గ్రీవెన్స్

**అధికారులతో సమన్వయం చేసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు: డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు**

**కుప్పం** : ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జననాయకుడు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీకేఎం--యూడీఏ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలు, వినతులు, అభ్యర్థనలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలు, మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను డాక్టర్ సురేష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధి పనులు తదితర అంశాలపై ప్రజలు వినతులు సమర్పించారు. ప్రతి అర్జీని ఆయన శ్రద్ధగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. జననాయకుడు గ్రీవెన్స్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినతుల రూపంలో సమర్పించారు.






## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**కొవ్వూరు** : మండలంలోని దొమ్మేరు గ్రామానికి చెందిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పుప్పాల వెంకట కృష్ణారావుకు రూ.32,376, మావూరి గంగాభవానికి రూ.25,920 చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు విజయసారథి, రథసారథి, సీనియర్ నాయకులు అచ్చిబాబు ఆధ్వర్యంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాలుగో క్లస్టర్ ఇన్‌చార్జి కేవీకే రంగారావు తెలిపారు.



## తుంగభద్ర దిగువ కాలువకు సాగు, తాగునీరు
# విడుదల చేయాలని వినతి

**రైతుల సమస్యను మంత్రి నిమ్మల రామానాయుడు,కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి దృష్టికి తీసుకెళ్లిన తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ ప్రతినిధులు**

**పెద్దకడబూరు ఆగస్టు 13 (పల్లెసాక్షి ):** తుంగభద్ర దిగువ కాలువకు 2026 ఖరీఫ్ సీజన్‌లో సాగు,తాగునీటిని సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరుతూ తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ (పీసీ ), డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ ) చైర్మన్లు రైతుల తరఫున భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరిలను కలిసి వినతిపత్రం సమర్పించారు.తుంగభద్ర దిగువ కాలువ పరిధిలోని హాలహర్వి,హొళగుంద, ఆదోని, కౌతాళం, పెద్దకడుబూరు, కోసిగి, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం,కోడుమూరు తదితర మండలాలు ప్రధానంగా వ్యవసాయాధారిత ప్రాంతాలని వారు వివరించారు.ఈ ప్రాంత రైతుల జీవనోపాధి పంటల సాగుపైనే ఆధారపడి ఉందని,వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే మెట్ట,వర్షాధార పొలాల్లో సాగు చేసిన పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ప్రస్తుతం రైతుల ఆశలన్నీ తుంగభద్ర దిగువ కాలువ నీటిపైనే ఉన్నాయని,ప్రభుత్వం ఎప్పుడు సాగునీటిని విడుదల చేస్తుందా అని వేలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.గత ఏడాది ఖరీఫ్ అనంతరం దిగువ కాలువకు నీటి విడుదల జరగకపోవడంతో రెండో పంట సాగు చేసే అవకాశం రైతులకు లేకుండా పోయిందని తెలిపారు.ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కనీసం 90 రోజుల పాటు తుంగభద్ర దిగువ కాలువకు సాగు, తాగునీటిని విడుదల చేసి,ఆరుతడి పంటలు సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కర్ణాటక ప్రాంతానికి సాగునీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి కేటాయించిన సాగు, తాగునీటి వాటాను కూడా సమాంతరంగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,2026 ఖరీఫ్ సీజన్‌కు తుంగభద్ర దిగువ కాలువకు సాగు,తాగునీటిని త్వరితగతిన విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా రైతుల సమస్యను సాధ్యమైనంత త్వరగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతులకు అనుకూలమైన నిర్ణయం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ డా.ఎ. సిరి హామీ ఇచ్చినట్లు తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు.





**తుంగభద్ర జలాలే రైతుల ఆశాదీపం :** నీరు విడుదలైతేనే పంటలు, పంటలు పండితేనే రైతు కుటుంబాలకు జీవన భరోసా" అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పి.టిప్పు సుల్తాన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మేన్స్,ఎన్.రమాకాంత్ రెడ్డి ఎం.వి.యస్. ప్రసాద్ ఎన్.గోవర్ధన్ రెడ్డి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కోసిగిలో పందుల బెడద

**కోసిగి టుడే (పల్లె సాక్షి) ఆగస్టు 13** కోసిగి సిద్ధపపాలెం కాలనీలో కొన్ని రోజులుగా పందుల బెడద ఎక్కువైంది. గతంలో పందులు ఊరు బయట ఉండేవి. ఇప్పుడు మళ్లీ జనావాసాల్లోకి రావడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల నుంచి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. గతంలో పిల్లలపై దాడులు చేసిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు పందులను ఉరిబయట ఉండేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.



## సామూహిక వరలక్ష్మీ వ్రతానికి
# ప్రత్యేక ఏర్పాట్లు

**ఈఓ ఎన్ శ్రీనివాస్ రెడ్డి**

**మహానంది, ఆగస్టు 13, పల్లె సాక్షి:** మహానంది పుణ్యక్షేత్రం నందు శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతంకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపిన ఈఓ ఎన్ శ్రీనివాసరెడ్డి. క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా అమ్మవారి అనుగ్రహాన్ని అందించడానికి ప్రత్యేక పూజలు, అలంకారాలు చేసి సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా మొదటి శుక్రవారం అంటే నేడు శ్రీ కామేశ్వరి అమ్మవారికి విశేష ద్రవ్య అభిషేకం, శేషవస్త్రాలతో ప్రత్యేక అలంకారము, చండీ హోమం, ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు హైదరాబాదు వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్రావు, విజయలక్ష్మి దంపతులు సహకరిస్తున్నట్లు తెలిపిన వేద పండితులు రవిశంకర్ అవధాని, కావున అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని తెలిపారు.



## బనగానపల్లె డిపో నందు కడప ఈడి NMUA ఘన స్వాగతం

**బనగానపల్లె ఆగస్టు 13 పల్లె సాక్షి** బనగానపల్లె పట్టణం నవనిర్మిత జుణ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్)గా ప్రమోషన్ పొందిన తర్వాత, మొదటిసారిగా మన బనగానపల్లె డిపోను సందర్శించిన గౌరవనీయులు = =.కిషోర్ చీవీఖాయూనియన్ తరపున శాలువా, పూలమాలతో ఘనంగా స్వాగతం సత్కారం తెలియజేయడం. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ శ్రీనివాసులు గ్యారేజ్ సెక్రటరీ దేవేందర్ రెడ్డి, ప్రెసిడెంట్ జమ్ములయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ వలి, మరియు నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుకిషోర్ హృదయపూర్వక అభినందనలు



## కార్పెంటర్ కాలనీలో పనులు
# వేగవంతం చేయాలి

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 13 పల్లె సాక్షి** బనగానపల్లె పట్టణంలో కార్పెంటర్ కాలనీలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన.కార్పెంటర్ కాలనీ సందర్శించి, స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. కార్పెంటర్ కాలనీలో ఇళ్ల స్థలాల పంపిణీకి ఎంపిక చేసిన ప్రాంతాన్ని పర్యవేక్షించిన మంత్రి, లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం. ఎంపిక చేయబడ్డ స్థలంలో జంగిల్ క్లియరెన్స్ పనులు, భూమి చదును పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన మంత్రి, ఆయా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# జగనన్న మా గోడు వినండి

**ప్లకార్డులతో డీఎస్సీ బాధితుల ఆవేదన**

**మాజీ ఎమ్మెల్యే కాటసాని ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత**

**జగన్ మోహన్ రెడ్డికి డీఎస్సీ బాధితుల వినతిపత్రం**

**బనగానపల్లె ఆగస్టు 13 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతమాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు పర్యటన సందర్భంగా ఓర్వకల్ విమానాశ్రయం వద్ద కోలాహలం నెలకొంది. ఓర్వకల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న వైఎస్ జగన్‌కు పార్టీ నాయకులు, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ న్యాయవాదులు ఘనస్వాగతం పలికారు. ఇదే సమయంలో డీఎస్సీ బాధితులు ఓర్వకల్ వద్ద ప్లకార్డులు చేతబూని, తమకు న్యాయం చేయాలంటూ జగనన్న మా గోడు వినండిఅని నినాదాలు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో పలువురు డీఎస్సీ బాధితులు ఓర్వకల్ విమానాశ్రయానికి భారీగా చేరుకున్నారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అన్యాయాన్ని వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లేందుకు వారు వినతి పత్రాలతో సిద్ధమయ్యారు జగనన్న మా గోడు వినండి మాకు న్యాయం చేయండి" అని రాసి ఉన్న ప్లకార్డులు పట్టుకుని తమ ఆవేదనను తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్సీ బాధితులు నంద్యాల మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కలిసి తమ సమస్యలను వివరించారు. డీఎస్సీలో జరిగిన అన్యాయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. బాధితుల విన్నపాన్ని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వెంటనే ఆ వినతిపత్రాలను వైఎస్ జగన్‌కు అందజేసి సమస్య తీవ్రతను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. మరోవైపు, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ న్యాయవాదుల విభాగం నాయకులు వైఎస్ జగన్‌కు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# వల్లంపాడులో తీవ్ర తాగునీటి సమస్య

**3 కి.మీ దూరం వెళ్లి బైకులపై నీరు తెస్తున్న గ్రామస్తులు...మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి విజ్ఞప్తి**

**బనగానపల్లె ఆగస్టు 13 పల్లె సాక్షి** బనగానపల్లె నియోజకవర్గం లోకోవెలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామంలో తీవ్ర నీటి సమస్య ఏర్పడింది వర్షాలు ముఖం చాటేసాయి ఆగస్టు నెలలో కుందునదిలో చుక్క నీరు కరువై ఎడారిని తలపిస్తుంది వల్లంపాడు గ్రామంలో నీటి సమస్య తీవ్రమైంది విద్యుత్ మోటార్ల ద్వారా కుళాయిలకు సరఫరా చేసేందుకు మోటార్లకు నీరు అందడం లేదు మోటార్ల ద్వారా కొంచెం నీరు అందిన నీరు దుర్వాసన వెదజల్లుతుంది వల్లంపాడు గ్రామంలో కుందూ నది నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఒక్క బోరుబావి కూడా లేకపోవడంతో గ్రామస్తులు చిన్నకొప్పెర్ల, అప్పలాపురం పెద్దమ్మ పొలిమేర దగ్గరకు 3 కిలోమీటర్ల దూరం వెళ్లి ద్విచక్ర వాహనాలపై నీరు తెచ్చుకుంటున్నారు పాడి పెంపకం దారులు వాడుకోవడానికి నీరు లేక గత నాలుగు రోజులుగా అగచాట్లు పడుతున్నారు వల్లంపాడు గ్రామవాసులు మంచినీటి సమస్యతో అలమటిస్తున్నారు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వల్లంపాడు గ్రామ నీటి సమస్యనుపరిష్కరించాలని వల్లంపాడు ప్రజలు కోరుకుంటున్నారు



APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

### శ్రీ సద్గురు.. లంబికాయోగి వర లింగమూర్తి స్వాముల వారి

# 41వ ఆరాధన...!!

## గురువు కీర్తనలు వింటే ఎల్లప్పుడూ మంచి ఫలితాలు సాధించుకోవచ్చు.....

**పెద్దకడుబూరు, ఆగస్టు,13,టుడే పల్లెసాక్షి :** మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో వెలసిన శ్రీ,సద్గురు లంబికాయోగి వర లింగమూర్తి స్వాములు,మరియు నాగప్ప స్వామి వారి 41,వ ఆరాధన మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా స్వామివారి మఠం పీఠాధిపతులు శ్రీమతి కె,జయలక్ష్మాంబ,పెద్ద.లింగప్ప స్వామి వారి ఆధ్వర్యంలో స్వామివారి సన్నిధిలో ఉదయం 6,గంటలకు గణపతి పూజ,కలశ పూజ తదనంతరం కంబలదిన్నే గ్రామం కురువ,చిన్న లింగప్ప స్వగృహం నుండి శ్రీ,సద్గురు లంబికాయోగి వర లింగమూర్తి స్వాముల వారి చిత్ర పటంను భక్తులు అశేష జనవాహిని మధ్య భారీగా డప్పు వాయిద్యాలతో మేళతాళాలతో ఊరేగింపు చేసుకొని జాలవాడిలో వెలసిన మఠం కు చేరుకున్నారు.. అలాగే స్వామి వారి సన్నిధికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని స్వామి అనుగ్రహం పొందారు.భక్తులకు ఉదయం 11,గంటల నుండి రాత్రి 12,గంటల వరకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.మరియు రాత్రి 10,గంటల నుండి ఉపన్యాసాలు,భజన కీర్తనలు గావించారు..ఈ కార్యక్రమంలో శిష్యాధులు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు..







## మూడవ రోజు ముగింపు...

# 'జ్ఞాన జ్యోతి శిక్షణ

### అంగన్వాడీ సెంటర్ లో సక్రమంగా చిన్నారులకు విద్య బుద్ధులు నేర్పాలి

**పెద్దకడబూరు ఆగస్టు13,(పల్లె సాక్షి)** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మూడవరోజు అంగన్వాడీ టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం






ఐసిడీఎస్ సూపర్ వైజర్ మహాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.నిత్య జీవితంలో ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు.రైమ్స్, పిక్చర్స్,పోస్టర్లు,కథలు,గ్రీటింగ్స్, ఫేర్వెల్స్,పోలీస్ ఎక్స్ప్రెషన్స్,ప్రాథమిక సంభాషణ తరగతి గది ఆదేశాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.గురువారం అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం ముగింపులో భాగంగా డిఆర్పీలు బి.నాగరాజు,బి.వీరేష్,బి. రాజేష్ బాబు,చిన్నారులలో భాషా నైపుణ్యాలు,సంఖ్యా భావనలు, కథలు మరియు ఆటలు ద్వారా అభ్యాసనం పిల్లలతో సంభాషణ, చిత్రాలు,బొమ్మలు,వినియోగం బాలల ఆసక్తికి అనుగుణంగా బోధనా పద్ధతుల వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన వారికి కల్పించారు.అలాగే విద్యార్థులకు భాష పై పట్టు పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకడబూరులో సప్త భజన కార్యక్రమం

### ఏడు రోజులపాటు భజన కార్యక్రమాలు

**పెద్దకడబూరు ఆగస్టు 13 (పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నందు గురువారం నుండి ఏడు



రోజులపాటు సప్త భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గౌళ్ళ నల్లారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు తెలియ జేస్తూ గ్రామంలోనే ఉన్న ప్రజలు సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలతో అలాగే ప్రజలు పాడిపంటలతోనూ వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఈ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.ఈ సప్త భజన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ,సొసైటీ డైరెక్టర్ యం.జి.నరసన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు,ఆలయ కమిటీ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్ పై విచారణ

**ఉయ్యాలవాడ, ఆగస్టు 13 (టుడే పల్లె సాక్షి)** మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయంలో ఓటర్ జాబితా సవరణ(సర్)పై విచారణ చేపట్టనున్నట్లు తహసిల్దార్ ప్రసాద్ బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఉండగా 1803 ఓటర్లు ఉన్నారన్నారు. వీరిలో 230 మందికి వివిధ కారణాల చేత ఓటర్ జాబితా సవరణ ద్వారా తొలగించడం జరిగిందన్నారు. తిరిగి ఓటర్ నమోదు నిమిత్తం అధికారులు వారికి నోటీస్ కూడా జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో ఓటర్లు వారు ఓటు హక్కు పోతుందేమోనన్న భయాందోళనకు గురయ్యారు. వారి అనుమానాలు నివృత్తి చేసేందుకు గ్రామాన్ని సందర్శించి సర్ ప్రక్రియలో ఓటర్లు అందజేసిన దరఖాస్తులను పున పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఎవరు ఏ ఏ పత్రాలు ఇస్తే ఓటు హక్కును పునరుద్ధరించబడుతుందో వారికి తెలియజేయడం జరుగుతుందని తహసిల్దార్ స్పష్టం చేశారు.

## ద్విచక్ర వాహనాలతో...

# యువత హల్ చల్

**బెల్లంకొండ ఆగస్టు 13,పల్లె సాక్షి,** మండల కేంద్రంలో కొందరు యువకులు ద్విచక్ర వాహనాలతో హల్ చల్ చేస్తున్నారు.వాహనాలకు చిత్ర విచిత్రమైన శబ్దాలు అమర్చుకొని



రహదారులపై నాన హంగామా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నా రు. ప్రతిరోజు సాయంత్రం కళాశాల విడిచే సమయంలో ఈ హంగామా మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.కొందరు యువకులు ద్విచక్ర వాహనాలతో జెడ్ స్పీడ్ తో వెళుతూ..ప్రమాదకర విన్యాసాలు చేస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేస్తూ విచిత్ర శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని పోలీసులు గుర్తించి,చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూల్ పర్యటన

# విజయవంతం..

### రాయలసీమ ముఖద్వారం కర్నూలుకు మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులైన. వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన..



**కోసిగి,ఆగస్టు,13,టుడే పల్లెసాక్షి** మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి యువ నేత వై ప్రదీప్ రెడ్డి కోసిగి మండలం ఇన్చార్జి పి మురళీమోహన్ రెడ్డి వారి ఆదేశాల పిలుపు మేరకు. కోసిగి టౌన్ నుంచి సిద్ధప్పపాలెం వైసిపి అభిమాన నాయకులు ఆలూరు బీసీ నేత ఎమ్మెల్యే విరుపాక్షి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎమ్మెల్యేను పరామర్శించడానికి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాకను విజయవంతం చేయడానికి బయలుదేరిన కోసిగి నాయకులు తదితరులు పెద్దఎత్తున

# వీధి కుక్కల సంచారానికి అడ్డుకట్ట వేయాలి

### గౌరవ ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు: ఆగస్టు 13 పల్లె సాక్షి** పట్టణంలో వీధి కుక్కల సమస్యను అరికట్టి ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు రక్షణ కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని గౌరవ



శాసనసభ్యులు శ్రీ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఇటీవల పట్టణంలోని 2వ వార్డులో ఇద్దరు చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై ఎమ్మెల్యే స్పందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ యంత్రాంగం వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కుక్కల దాడిలో గాయపడిన చిన్నారులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో వీధి కుక్కల సంచారం పెరగడంతో ప్రజలు, ముఖ్యంగా చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ వార్డుల వారీగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వీధి కుక్కల సమస్యపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తక్షణమే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు.

# భారీగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**ఎమ్మిగనూరు ఆగస్టు 13 పల్లె సాక్షి** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా, గౌరవ శాసన సభ్యులు డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బాలికల పాఠశాల నుండి సోమప్ప కూడలి మీదుగా పార్క్ రోడ్ నుండి ఓం శాంతి సర్కిల్ వరకూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతా కి జై అనే నినాదాలతో ర్యాలీ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో తదుపరి ఓం శాంతి సర్కిల్ నందు మొక్కలను మెప్మా లోని పొదుపు సభ్యుల ద్వారా 10000 మొక్కలను నాటే కార్యక్రమం శాసన సభ్యులు గారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్ సురేష్ గారు, మునిసిపల్ కమీషనర్ గంగిరెడ్డి గారు, తహసీల్దారు శ్రీనివాసులు గారు, ఎం.ఈ.ఓ. మధు సూధన్ గారు, పాఠశాల విద్యార్థులు, టీచర్లు, మెప్మా సిబ్బంది, పొదుపు సంఘం మహిళలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






# మూడవ రోజు 'జ్ఞాన జ్యోతి శిక్షణ

**బెల్లంకొండ ఆగస్టు 13,పల్లె సాక్షి,** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవరోజు అంగన్ వాడి టీచర్లకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని



ఐసిడీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్లు పి.బాల త్రిపుర సుందరి,ఎం.వనజ తెలిపారు. ఇంగ్లీష్ భాష పై శిక్షణ ఇచ్చారు. ఇంగ్లీషును నిత్య జీవితంలో ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు.రైమ్స్, పిక్చర్స్,పోస్టర్లు,కథలు,గ్రీటింగ్స్, ఫేర్వెల్స్,పోలీస్ ఎక్స్ప్రెషన్స్, ప్రాథమిక సంభాషణ తరగతి గది ఆదేశాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఎన్ఈపి-2020 లో భాగంగా విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై పట్టు పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఆంజనేయులు, పి.శివ నాగేంద్రం,ఎం.కృష్ణకుమారి, అంగన్వాడీ టీచర్స్, సహాయకులు పాల్గొన్నారు.

# కుందునది నీటిని సాగునీటికి వినియోగిస్తే చర్యలు

**ఉయ్యాలవాడ, ఆగస్టు 13:( టుడే పల్లె సాక్షి)** కుందూనదికి ఉన్నతాధికారులు విడుదల చేసిన నీటిని కేవలం తాగునీటికి మాత్రమే వినియోగించుకోవాలని, సాగునీటికి ఉపయోగించుకునే రైతులపై చర్యలు తప్పవని తహసిల్దార్ ప్రసాద్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే తాగునీటి కోసం మాత్రమే వినియోగించుకోవాలని ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వర్షాలు సంవృద్ధిగా కురిసే వరకు రైతులు వరి పంట సాగు చేయరాదన్నారు. ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఇప్పటికే ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. కొంతమంది రైతులు అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా వరి పంట సాగు చేసి నీటిని మోటార్ల ద్వారా పంట పొలాలకు మళ్ళించడం గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో కుందూలో మోటార్లు వినియోగిస్తే పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోఓలు కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. కమిటీలో తహసిల్దార్, ఎస్సై, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారితో కూడిన బృందం కలదన్నారు. వీరు తగిన నిర్ణయం తీసుకొని రైతులపై చర్యలకు ఉన్నతాధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.




EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com